కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శనివారం 15, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఫీజుల దోపిడీపై కలెక్టర్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ వినతి

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్ పిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు ఆర్ఐఓ అధికారికి కూడా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇలా అనేక కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రభుత్వ నియంత్రణ లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు అధిక ఫీజులు కట్టలేక చదువుకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలపై దృష్టి సారించి, ఒక బ్రాంచ్‌కే అనుమతి తీసుకుని అనేక బ్రాంచ్లు తెరుస్తున్న వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వినతిపత్రం సమర్పించిన బృందావనంలో కిషన్ నాయక్, జంపా నాయక్ కొటేషన్ నాయక్, రాము నాయక్, నెహ్రూ నాయక్ నాగేశ్వరావు నాయక్, రాము నాయక్, సంజీవ రావు, ఉపేంద్ర బాయ్, మదన్ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్, మోహన్ నాయక్ తదితరులున్నారు.



# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ఈ నెల 17న జిల్లా కేంద్రంలో ధర్నా జయప్రదం చేయండి: టీఎస్‌యుటిఎఫ్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న పాత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు జి.వి.నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం గురుకుల ఉపాధ్యాయులతో ఆన్లైన్‌లో సమా వేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా చావా.దుర్గాభవాని మాట్లాడుతూ గురుకుల పాఠశాలలన్నింటికీ ఒకే విధమైన సమయం, బోధనా పద్ధతులు ఉండాలని, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,అన్ని హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమించాలని, విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గురుకుల రాష్ట్ర కోకన్వీనర్ లివింగ్ స్టన్, మైనారిటీ గురుకుల కన్వీనర్ మహేష్, దామోదర్, జితేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

TSUTF Telangana State United Teachers' Federation

## సీఎం కేసీఆర్ సారథ్యంలో
# యువతకి ఉపాధి అవకాశాల వెల్లువ

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని భద్రాచలం పబ్లిక్ ప్లే గ్రౌండ్ నందు ఐటీసీ లిమిటెడ్ పిఎస్‌పిడి భద్రాచలం యూనిటీ వద్ద కాగితం బోర్డు కెపాసిటీని పెంచడానికి ప్రతిపాదిత మిల్లు విస్తరణ ప్రణాళిక పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో యువనేత కేటీఆర్ ఆలోచన దీక్షతో రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి చురుకుగా కొనసాగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహకాలతో సహకారం అందిస్తుందని, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో వేలాదిగా ప్రైవేటు ఉపాధి అవకాశాలు తెలంగాణ యువతకు లభించడం జరిగిందని, ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఎన్నో పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రం వైపు పరుగులెత్తించిన ఘనత యువనేత కేటీఆర్ గారి దేనని స్పష్టం చేశారు. విదేశీ పర్యటనలో భాగంగా స్టేట్ పాలసీ విధానాన్ని వివిధ దిగ్గజాలకు వివరిస్తూ వేలకోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు కేటీఆర్ గారి కృషి ఎనలేనిదని తెలిపారు. స్థానిక యువతకి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటిసి కంపెనీ లిమిటెడ్ అదనపు ఎనిమిదవ ప్లాంట్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు.



## అణగారిన జీవితాల్లో అక్షర దారి
# సంక్షేమ హాస్టళ్లు..

భావి పౌరులకు బంగారు భవిత ఇక్కడే..

2,3,4వ పేజీల్లో..

- సన్నబియ్యంతో కడుపునింపుతూ విప్లవాత్మక మార్పులు
- ఇంటిని మరిపించేలా మౌలిక సధుపాయాలు
- కంటికి రెప్పలా సంక్షేమాధికారులు
- స్వరాష్ట్రంలో స్వర్ణయుగంలా విలసిల్లుతున్న వసతి గృహాలు
- తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు








# అణగారిన జీవితాల్లో అక్షర దారి సంక్షేమ హాస్టళ్లు..



## భావి పౌరులకు బంగారు భవిత ఇక్కడే..

- సన్నబియ్యంతో కడుపునింపుతూ విప్లవాత్మక మార్పులు
- ఇంటిని మరిపించేలా మౌలిక సధుపాయాలు
- కంటికి రెప్పలా కాపాడే సంక్షేమాధికారులు
- స్వరాష్ట్రంలో  స్వర్ణయుగంలా విలసిల్లుతున్న వసతి గృహాలు
- తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల ఫోరం అధ్యక్షులు **కోటపాటి రుక్మారావు**

వనం నాగయ్య, కెరటం న్యూస్

**యావత్ తెలంగాణ** సమాజాన్ని ఐక్యతగా మలిచి.. ఏడు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని శిఖరాగ్రానికి చేర్చి.. రాష్ట్రాన్ని సాధించిన దార్శనికుడు సీఎం కేసీఆర్ అని తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల ఫోరం(టీఎస్జీఓస్ అనుబంధం) ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రధానమైన విద్యారంగంలో గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, భావిభారత పౌరులకు బంగారు భవితనిచ్చే గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు నిచ్చారని రుక్మారావు అన్నారు. రాష్ట్ర విధాత,

ప్రగతి ప్రదాతలా సంక్షేమ వసతి గృహాలకు సరికొత్త రూపు నిచ్చారని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక రకాల మార్పుల కారణంగానే నేడు పేదింటి విద్యార్థులు ఆత్మగౌరవంతో చదువుకుంటున్నారని యూనియన్ అధ్యక్షులు రుక్మారావు గుర్తుచేశారు. తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల ఫోరం(టీఎస్జీఓస్ అనుబంధం) ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావుతో కెరటం న్యూస్ స్పెషల్ ఇంటర్వ్యూ..



## అణగారిన జీవితాల్లో ఆత్మగౌరవం సంక్షేమ హాస్టళ్లు..

రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రోత్సాహం, అండదండలు, ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సహకారం, పర్యవేక్షణ, ఎస్సీ వెల్ఫేర్ డీడీ కస్తాల సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ డీబీసీ డీఓ జి.జ్యోతి, ఎస్టీ వెల్ఫేర్ డీడీ పి.కృష్ణా నాయక్ పర్యవేక్షణలో టీఎస్జీఓస్ ఖమ్మం జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్ సాగర్, రాష్ట్ర నాయకులు నందగిరి శ్రీను, రాష్ట్ర వసతి గృహ సంక్షేమాధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ సహకారంతో ఖమ్మం జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు పూయిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా స్వరాష్ట్రం ఏర్పాటైన తరువాత అతికొద్ది రోజుల్లోనే వసతి గృహాల దశ తిరిగిందని రుక్మారావు అన్నారు. ముఖ్యంగా తాగునీటికి సైతం నోచుకోని వసతి గృహాల్లో స్వచ్ఛమైన శుద్ధ జలాలు విద్యార్థులకు ఏర్పాటు చేసి, పురుగుల అన్నం స్థానంలో వేడివేడి అన్నం విద్యార్థుల ఆకలి తీర్చుతోందన్నారు. చీకట్లను తొలగించేలా విద్యుత్ సౌకర్యం, విద్యార్థులు, హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటుచేసి కార్పొరేట్ విద్యకు ఏమాత్రం తగ్గకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పేద విద్యార్థులకు వసతి గృహాలు ఆశాదీపంలా మారాయి. అన్న పానీయాలకు అష్టకష్టాలు పడిన రోజులు పోయి నేడు ఆత్మగౌరవంతో సన్నబియ్యం, పౌష్టికాహారంతో సొంతింటిని మరిపించేలా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల రూపురేఖలే మార్చేసిందని ఆయన అన్నారు.



## సంక్షేమ హాస్టళ్లకు స్వర్ణయుగం..

ఖమ్మం జిల్లాలో 53ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్లు ఉండగా, 35బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, 29 ఎస్టీ వెల్ఫేర్ హాస్టళ్లు ఉన్నాయని యూనియన్ అధ్యక్షులు రుక్మారావు అన్నారు. నాడు పురుగుల అన్నం తిని అష్టకష్టాలు పడిన విద్యార్థులకు నేడు సన్న బియ్యం, బంకర్ బెడ్స్, డైనింగ్









టేబుల్స్, మెత్తటి పరుపులు, రెండు జతల బూట్లు( స్పోర్ట్స్, స్కూల్‌కు) 4జతల బట్టలు, చలికాలంలో స్వెట్టర్, మంకీక్యాప్, 3జతల సాక్కులు, చద్దర్లు, కార్పెట్, ఉన్ని రగ్గు, నోట్ బుక్స్, ట్రంక్ బాక్సు, ప్లేటు, గ్లాసు, గిన్నె, పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్టడీ మెటీరియల్, మంచి మెనూ, 3సార్లు గుడ్డు, రాగిజావ, పాలు, బెల్లంతో పాటు నిత్యం ఒక రకమైన టిఫిన్‌తో విద్యార్థులను సొంతింటిలోనూ లేనన్ని సౌకర్యాలు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మెరుగుపడిన మౌలిక సధుపాయాల కల్పనతో ప్రతీ ఏడాది కొత్తగా వస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లకు, హాస్టళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా సౌకర్యాలు, మెరుగైన ఫలితాలు సాధిస్తూ విద్యార్థుల బంగారు భవితకు అడుగులు పడుతున్నాయని అన్నారు.






## మంత్రి మనసు గెలిచిన హాస్టళ్లు..

2019లో అనుకోని అతిథిలా నాడు ఖమ్మం ఎమ్మెల్యే, నేటి మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ గారు ఖమ్మంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసి విద్యార్థుల ఆత్మగౌరవాన్ని పెంచారని రుక్మారావు అన్నారు. రాత్రి వేళ విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారని అన్నారు. మరుసటి రోజు ఉదయం మంత్రి ఇంటికెళుతూ..తన సొంత నిధులతో హాల్‌లో ఫ్యాన్లు, దోమతెరలు, మంజూరుచేశారని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రతీ హాస్టల్‌కు 50ఇంచుల కలర్ టీవీలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు ప్రదర్శిస్తున్నామన్నారు. పచ్చని చెట్లతో, పరిశుభ్రమైన వాతావరణంలో ఇంటిని మరిపించేలా సంక్షేమ వసతి గృహాలు విద్యార్థుల జీవితాల్లో ఆత్మగౌరవాన్ని నింపుతున్నాయని అన్నారు.



